# మనసు విరిగె నేని

సమయంకోసం చూస్తున్నది కుసుమ. ప్రతీదానికి హద్దున్నది దాష్టీకానికి హద్దులేదేమో: అనుకున్నది. అప్పుడే హింస మొదలై పన్నెళ్లయింది. అయిదేళ్ల నించి పెరుగుతున్నదే గాని తరగటం లేదు సున్నితంగా యెదిరిస్తుంటే గమనించటం లేదు, సైన్సు ప్రకారం మగవాడిగూబ తారస్థాయిధ్వనికి ప్రతిధ్వనించినట్టు, మంద్రస్వరానికి ప్రతిధ్వనించదుట అసలు రిజిష్టర్ కాదుట శబ్దం

జామదగ్నిని సహస్రార్జునుడు రోజూ హింసిస్తూవుండే వాడట రాజు సహస్రార్జునుడు, నిజమైన ఆర్యుడు క్షత్రియుడు అని ప్రచారం చేయమని బలపంతం చేసేవాడట.

యేదీ సహస్రార్జునా? నీపేరేమో గొప్పగానే వున్నది గానీ, నీపూరు డిబ్బలాగావున్నది. సైన్యానికిభృతి సక్రమంగా అందజేయవు వారు ఊళ్ళమీదబడి దోస్తుంటే కలగజేసుకోవు నిరాయుధులమీదికి దాడి చేస్తావు నిన్ను వేయికళ్ళతోకని పెట్టివుండి కాపాడే నీస్త్రీని, కించపరుస్తావేగాని గౌరవించవు. అవి ఆర్యుల లక్షణాలా. నీదిక్షత్రియ రక్తమా? సులభంగా నీకులభించిన ఒక్కొక్క గెలుపుతో నీకు తల తిరిగిపోయింది. అని నవ్వేవాడట జమదగ్ని,

జమదగ్నిభార్య రేణుకాదేవి, భర్త అనుభవించే హింస చూడలేకపోయేది.

యెన్నాళ్ళిట్లా హింస అనుభవించాలి? అనేది గాయాలు తైలంతోతుడిచి మందేసి కట్లు కట్టేది ఇంతధారకం తాగించేది.

ఇదిహింసగాదు రేణుకాంబా! బ్రాహ్మడికీ మృగానికీ మధ్యజరుగుతున్న పోరాటమిది, మృగం గెలవదు దానిక్రూరత్వమే దాని నాశనానికి కారణమౌతుంది అనేవాడట జమదగ్ని

రోజూ యెదిరించటం మంచిదా? అందు నామగవాడిని, అందు నాఆఫీసర్ని, అందు నాభాగ్యశాలిని, అందువావరప్రసాదుడైన అందగాడికి? కుమారీ శతకంలో గూడా సమయంనుసే అంటించాలి అని శతకకారుడు సలహాయిచ్చినట్టు గుర్తు కుసుమకి మరీ అంతగా నొవ్వనాడుతుంటే లాభిస్తుందా. గౌరవపోదూ?

కాలచక్రం తిరిగి మంచి అవకాశమిచ్చింది వరప్రసాదరావు వేపు బంధువులు, ఫ్రెండ్సుగూడామ రిడైరైన ముగ్గురు న్యాయాధిపతులు, జిల్లాజడ్జి, డిస్ట్రిక్ట్ మున్సిపల్, డిస్ట్రిక్ట్ మాజిస్ట్రేట్ వచ్చారు. వాళ్ళ స్వంత పన్లమీదేవచ్చారు వరప్రదరావువల్లే నెరవేరే పన్లవి. మొదటి ఆయన కావూళ్లో స్థిరాస్థివున్నది దానినమ్మాలి మంచి బేరంరావాలి రెండవ ఆయనకు పాతయిల్లు తండ్రి నివసించినది వున్నది. దానిని అగ్రికులం వారికే అమ్మతాడట మనుషుల్ని పట్టాతి చూపాలి, మూడవ ఆయనకు హైదరాబాదులో ప్లాట్‌వున్నది, అదివూరికి దూరంగా వున్నది. అక్కడ యిల్లుకట్టటం యిష్టంలేదు, దానిని కొనేవారిని చూపాలి.

అతిథి మర్యాదలు బాగా చెల్లించింది కుసుమ, హాస్పిటాలిటీ బాగుందని సంతోషించారు అతిథులు.

కొద్ది రోజులకిత్రమే, ధరలు పెరిగిపోతూ ఇంటి వెచ్చాలకిచ్చేడబ్బు చాలటం లేదని బిల్స్ చూపుతూ కుసుమ అన్నది

పాత పాత్రసామాను అమ్మివేయనా?

తాను హాస్యగాడి ననుకునే వరప్రసాదు విసుక్కున్నాడు ఆడబ్బు యేంచేస్తా, వూళ్ళమీదతిరిగిరావాలా? యాత్రలు చేయాలా? గంగలో మునగాలా? మోక్షమిస్తుందాగంగ? అసలు నీవైపు చాలామందిక యింట్లోవన్నీ రహస్యంగా అమ్మే అలవాటున్నదిట? బియ్యం గూడానూ, బియ్యమమ్ముకునే శకమేమో నని కొత్తపెళ్లికూతుర్ని హాస్యమాడేవారట. అని నవ్విన వరప్రసాదునేడు అతిధులు చూస్తుండగా డబ్బు అందిస్తూ, యీనేలకి చాలా? చాలకపోతే డ్రావేసి తెచ్చిస్తా అంటూ తననిగమనిస్తున్నారాలేదా అని పక్కగా చూశాడు.

డైనింగ్ టేబిల్ చుట్టూ కుర్చీల్లో కూచుని రుచిఅయిన ఘుమఘుమలాడే భోజనం చేస్తున్నారు, కమ్మనినెయ్యి వడ్డించిలది కుసుమ.

పరదావద్ధతి నిరసించిన సంస్కర్తలాగా వరప్రసాదు, నువ్వుకూడా కూచుని, భోజనం కానీ. కుర్చీ ఖాళీగావున్నదిగా. ఈటేబిల్ యెనిమిదిమందికి సరిపోతుంది. నామేనల్లుడు యింటర్వ్యూకి యీమెయిల్లోరావాలి వస్తున్నానని ఫోన్‌చేశాడు పొద్దున్నే. కానిరాలేదెందుకనో, కూచో, కూచో, కానీ కానీ, మేము ముచ్చటలాడుతూ తినాలి, వక్కాగంటపడుతుంది నీవల్లే ముక్కునా నోటా కొట్టుకుని యెంగిలివడిలేవటం మావల్ల గాదు. దేనికది విడివిడిగా తింటేనే రుచి తెలుస్తుంది, నీవల్లే

అన్నీ కలబోసుకుతింటే రుచీపచీవుండదు, అసలు నీకు రుచి తెలుసునా అని నాఅనుమానంక్షున్ని వారణకు యేదోయింత పంచీలో వేసినట్టు వేస్తావు. మనిషి కదిలిపోతూ చేతులాడిస్తూ అంటున్నాడు వంప సాదు.

కళ్లెత్తిచూసి చిరునవ్వు చిందించింది కుసుమ. కూచోమ్మా, అతిథులుతిన్నాక నువ్వు తినాలనేది పాతపద్ధతి. మనది ప్రగతి సంపాదించిన దేశం మనభాషను ఇటాలియన్ ఆఫ్దియీస్ట్ అంటారు. మానవూరికి ఆంధ్రాప్యారిస్ అనిహాస్యమాడుతారు. మీవరప్రసాదు తనపిల్లల్ని గూడా ఆడా మగా తేడా పాటించక, ఖర్చులకు వెరవక, వత్తిడులకులొంగక పెద్దచదువులే అన్నాడు జడ్జి.

కుసుమ అనలుగుర్నీ వోసారిచూసి కూచుని అన్నీ వడ్డించుకున్నది. మారువడ్డించుకోటానికి అన్నీ అందుబాటులో పుంచింది. స్పూన్సు వేసింది. పెరుగుగిన్నెలు దగ్గరగా జరిపింది.

వాళ్లు ప్రీగా మాట్లాడుకుంటూ అనేకవిషయాల మీద వ్యాఖ్యానాలు చేస్తున్నారు. వోపదినిముషాలకి ఆవురావుర్న తినే వేగం తగ్గి నిదానంగా మారువడ్డించుకుంటూ తింటున్నారు.

అదేంకల్చర్ రఘూ! ముందు, యెవరూ మెచ్చనిదాన్ని పెళ్లాడి, తరవాత దాన్ని యింటికితేవటం అందర్నీ పూసుకు తిరుగుతూ ప్రేమగా గౌరవంగా మాట్లాడాలని బలవంతపెట్టటం మంచిపనేనా! రామేశ్వరం చూడబోతే సోషియాలజీ ప్రొఫెసరు. మొదట్లో సైకాలజీ తీసుకుని యెమ్మే చదువుతూ అడిఫిరా

ఉంచి యీానబ్లిక్ తీసుకున్నాడు. చెప్పేదొకటీ చేసేదొకటీ, అలా చేయగూడదనే టాల్‌స్టాయ్ మిత్రుడు టాల్‌స్టాయ్‌ని తిట్టేవాడు నువ్వు రచించే దేమిటీ? విరుద్ధంగా చేసేదొకటీ, అలపయశస్సు నాహ్వానిస్తున్నావు, అలాచేయుకు, పేరుపోతుంది అనిగట్టిగా మందలించేవాడట అంటున్నాడు వరప్రసాదరావు.

నీకది కొత్తగా తోచిందేమో ప్రసాద్! నేనలాంటివారిని చూస్తూనే ఉద్యోగరీత్యా గూడా తీర్పు యివ్వాల్సివచ్చింది అన్నాడు జడ్జి రఘురామ్.

కుసుమ కళ్లెత్తిచూస్తే, కూరమారువడ్డన చేసుకుంటున్న జడ్జిచూపుతో కలిసింది.

మీ రేమనుకోకపోతే, నాకూడా మీ సంభాషణలో పాల్గొనాలని వున్నది. అన్నది నేయి ఆయనకు దగ్గరగా జరిపింది

నోఅబ్జెక్షన్ ఇపుడు కలెక్టర్లుగా జడ్జీలుగా స్త్రీలూ ఆసీట్లు అలంకరిస్తున్నారు. నిష్పక్షపాతంగా తీర్పునిస్తూ విధినిర్వహణ చేస్తూ పేరుతెచ్చుకుంటున్నారు. అనిప్రోత్సహించాడు జడ్జి

ధైర్యంచేసి అన్నది కుసుమ మీఫ్రెండ్, మీకుబావగారు గూడానేమో! రామేశ్వరంగార్ని క్రిటిసైజ్ చేస్తున్నారు గానీ, తాను ఆయనకన్న మరికొన్ని మెట్లు పైకెక్క, అని చిరునవ్వు నవ్వింది కుసుమ, యెవరూ మెచ్చనిదాన్ని, పెళ్లాడీ అనిక్షాజువాడారు, విన్నారుగాయిప్పుడే తాను ఆసంఘాచారాన్ని! కట్టుబాటునూ గూడా త్రోసిరాజని. శరించి. గెలిచానని తానే అనుకుని, నన్నదీస్టైల్లోబలవంతం చేశారండీ .మీ

వాళ్ళు మీకోసం వచ్చారు, వాళ్ళపనిమీద వచ్చారు, నేనంటే వారికి మంచి అభిప్రాయంలేదు. నేనెందుకు మీరుచెప్పినట్లు చేయాలి. మీరే మర్యాదలు చెల్లించుకోండి, అని రీజన్ చేస్తే పెద్దగానవ్వి వీపుచరిచి, అయోమ్యసంఘవిరుద్ధమైన పని చేశానే అనుకుని సిగ్గుపడి, తప్పునీదే అనుకుని, వాళ్ళను గౌరవంగా చూడాలి అందువల్ల లాభమేగాని నష్టమేం లేదుగా అనిసద్ది చెప్పారండీ. జడ్జీగారూ! ఇపుడురామేశ్వరంగార్ని క్రిటిసైజ్ చేస్తున్నారు న్యాయమేనా ఇవాళ మీరు చెప్పాలి అన్నది. వేడిగా ఉన్న వేడిఅన్నం గరిటతో తీసి ఆయనకు మారు వడ్డించింది.

జడ్జీగారేమో చిక్కని సాంబారు కలుపుకుని, నెయ్యి వేసుకుని అప్పడం నలిపితింటున్నాడు. బటతలా ఖరీదైన దుస్తులూ వేలికి రవ్వవుంగరం. ఆయన్ని చెప్పనీయక వర ప్రసాదు అన్నాడు. నీకు దెప్పటం, యెత్తిపొడవటం, యేనాటి విషయాలో గుర్తు చేసుకుని, కాట్లకుక్కలాగా మీదబడి కరవట హాబిట్ అటువంటి అలవాట్లు కంట్రోల్ చేసుకుంటే నీవంటికి మంచిది. అని యేమీ నొవ్వనాడని వాడల్లే చూపు కిందిపైపు తిప్పి ఆవకాయాపూటా అన్నంమీదేసుకుని, టేబిల్ స్పూన్‌తో వెన్న వడ్డించుకున్నాడు వరప్రసాదం.

శృతిమించకముందు టాపిక్ మార్చటం మంచిదేమో వనుకుని డిస్ట్రిక్ట్ ఇంజినీర్, సత్యనాధంగారు, వారి చిన్ననాటి విషయాలూ అల్లరిపనులూ, చిలిపి చేష్టలూ, పోకిరీతనం గుర్తుచేసుకుంటూ అన్నారు.

గురునాథం, క్లాసులో గూడా అల్లరే నేను మానీటర్ని గురువుగారొచ్చేదాకా క్లాసుని అదుపులో వుంచాలి. వాడు, మైనారిటీలల్లే వున్న ఆడపిల్లలమీదికి దాడిచేసేవాడు. బెత్తంచూపిస్తే నవ్వి తలవంచుకుని బుద్ధిగాకూచున్నట్టే కూచునిమళ్లా మొదలూ మరోపిల్లకు కన్నుకొట్టేవాడు, కొట్టటానికివెళితే, అదే నావంక చూసినవ్వు తున్నది. దాన్ని తలొంచుకోమను. అని కొంటె నవ్వునవ్వేవాడు. వాడప్పటికి టీనేజరే, ఆయన గారెలా పచ్చడీ తాపీగా తింటున్నాడు. ఇంకా మైసూర్ బోండాతినాలి.

వరప్రసాదు నవ్వుతూ తింటూనే అన్నాడు.

వాడా! గురూ! అని పిలిచేవాళ్లం వాడి ఊళ్లోకనిపిస్తే యోగక్షేమం అడిగాను, తన భార్యను డెలివరీకి హాస్పిటల్‌కి తెచ్చాడట అనినవ్వాడు సేమియా వరమాన్న లోని జీడిపలుకులు, కిస్మిస్ బాదంపలుకులు స్పూన్‌తో తీసి తింటున్నాడు.

నిజంచెప్పాల్సి వస్తే భార్యేయే యెంకరేజ్ చేసిందిట తనకసలు అటువంటి ఉద్దేశంలేదుట అల్లరీ ఆగమూ అయేట్టున్నదని, వాళ్ళవాళ్లు తనమెడలు వంచి పెళ్లిచేశానిచ్చారట. తన వారికి బాగాముడుపులందాయిగనకనే గెలిచారుట. ఇప్పుడేమో పెళ్లానికి తోడుకని, దాని అప్ప వచ్చిందిట పోనీ అని ఖర్చులు భరిస్తుంటే, అత్తగారు కాశీనించి ఉత్తరం వడేయించిది. ఇంటికి రావాలంటే డబ్బు పంపాలీ అని, ఇంటో ఒక్కడే అయినాడుట. ఇంటోవున్న ఆడదేమో తన సోదరికి పచ్చం వండి టైమ్‌కి హాస్పటల్‌కి వెళ్తున్నదనీ, తన అవసరాలన్నీ చూస్తున్నదనీ, సంతోషిస్తుంటే, భార్యను హాస్పటల్ వారు డిశ్చార్జ్‌చేశా

రుట. ఇంటికి వచ్చేసింది. బిడ్డకి నెలరోజులూ నీళ్ళుపోసిన సోదరికి నెలతప్పిందని గమనించండి. అని పెద్దగానవ్వి వరమాన్నంతాగేశాడు వరప్రసాదు, ఒకేయింటి పిల్లల్ని యిద్దర్ని ముద్దుచేశాడు. రేపు గురుడో గురివోపుట్టచ్చు అని నవ్వుతూ నాతో అంటుంటే, ఆదేం పనిరాగురూ! సంఘానికి వెరవవా, సోదరికి ధవుడు గూడా లేడేమో, కన్నుకప్పగలనని చేశావూ ఒకే తప్పురెండోసారెట్లా చేస్తా. ఈమాటెవరు పెళ్ళిచేస్తారుటానీకూ? ఆమె అత్తరారా? అని నేను హాస్యమాడితె, నాదేం తప్పులేదు ప్రసాద్‌భాయ్! అదేనన్ను బుజ్జిని చూసినట్లు గుజ్జనగూళ్లా, గోరుముద్దలూ తినిపిస్తూ ముద్దులూ పెట్టింది, పోనీ ఒకరికొక్కకరు అప్పచెల్లెళ్ళు సాయంగా ఉండదలుచుకున్నారేమో, మరెవడు అందలేదేమో. అని తేలిగ్గా అన్నాడు. బాధలేదు వరీలేదు. అవమానమూలేదు అంటున్నాడు ప్రసాద్,

మేజిస్ట్రేట్ శివరావుగారన్నారు. నీదృష్టిలోవాడు హిరోలాగావున్నాడే. అనికుసుమ వంకచూస్తే మరోబోండా వడ్డిస్తున్నది

చాలమ్మా! చాలా రుచిగా వున్నాయన్నీ నువేచేశావా చాలాచేశావే అని బోండాతుంచి తింటున్నాడు

అన్నీ నేనేచేశా, మిరిలానన్ను పొగడు తారనిగూడా తెలుసు కాని మీ ఫ్రెండ్, నావంటకువంకపెట్టకుండా ఒక్కనాడూ వదలరు, ఏం చేశావో నువుచెప్పేదాకా అవండిదేమటో తెలియదు అంటారు. ఒక్కోరోజు అన్నీవదిలేసి, బల్లముందునించి లేచిపోతారు మరో రోజు దగ్గరుండి వంటచేయిస్తారు, అని చెప్తూ నవ్వింది, యెవరైనా భోజనానికి పిలిస్తేవెళామనుకోండి వెళ్తాము

ఆమెవంట బాగుందిగదూ, అన్నీ రుచిగావున్నాయి గదూ అని అడిగితే బాగున్నాయి అనాలి, నోరెత్తనివ్వరు, అదిచి వుంచుతారు అన్నది,

ఇవాళన్నీ శ్రద్ధగా చేశావేమో. అందుకని బాగున్నాయి. రోజూ యేదో ఒకటి మాడుస్తూనే ఉంటావు మాడు చెక్కలూ మంచినీళ్లూ పొగడాలా అని నవ్వుతున్నాడు వరప్రసాదు.

నాకూ్కడా మీవల్లే నవ్వాలనున్నదండీ యివాళ. మీ ఫ్రెండ్ వరప్రసాదుగారు గూడా వోనాడ గురునాధంగారి స్టైల్లోనే వున్నారు. అందుకనివాళ గురునాధంగార్ని మెచ్చుతున్నారు కాని నేనే గుర్తుచేశా, ఒకేయింట్లోని ఆడపిల్ల లిద్దరెందుకూ, పరాయింటినించి తెచ్చుకోండి. అని సరసవచనాలు పల్కితే, నాదేంపోయిందీ అనుకుంటాడుట మగాడు. యేమో నీకిష్టమే నేమో అనుకున్నా. లేకపోతే ఆమెనింట్లో వుంచి యేదో మిష పెట్టి పేరంటమనో, గుడి అనో యెందుకెళ్లావూ ఆమెనొదిలీ. షోకులెందుకు చేస్తుందీ? మొగుడుకావాలేమో అనుకున్నా? అని యిలాగే యేబాధాలేకుండా నవ్వారండీ, అయితే అక్కడ ఆనాడు భగవంతుడు పోలంరూపంలో వచ్చి ఆదుకున్నాడు. షోకు చేసుకునే ఆమె అత్తవారు, యీప్లేబాయ్ వరప్రసాద రావుగారు ఆమె ఆత్మ మీదకన్నేశాడని నిందవేసి షోకేలా సోదరిని తీసికెళ్లారు. నేను పోలానికి వందనంచేసి థాంక్స్ చెప్పానండీ అని తలొంచుకుని నవ్వగలిగింది కుసుమ. జడ్జిగారు, యింకాయేమి తినగలను, వదలలేకున్నానే అని కొంచెం కొంచెం తింటుండగా కుసుమ లేచి ఐస్క్రీమూ, జెల్లీముక్కలు కస్టర్డ్‌ముక్కలూ కలిపి, పైన ఆపిల్‌ముక్క కమలాతొన ఒలిసి

వుంచి ఆప్లేటు ఆయనవేపు పెట్టింది, సూప్ నూప్, మరికొన్ని ప్లేట్లూ తెచ్చి దగ్గర్లోవుంచి కూచున్నది.

అతిధులు చాలా సంతోషించారు రెస్టారెంటులో విందుల్లే వున్నది భోజనం.

జడ్జీగారు వేరే విషయం మాట్లాడుతున్నాననుకుని, ఐస్‌క్రీమ్ తింటూ అన్నారు.

చక్రపాణికి తన అత్తగా రొస్తున్నదంటేనే కాళ్లూ చేతులూ చల్లబడతాయిట ఆమె వెంటగుడ్డుబండీ వస్తుందిట ఇల్లుగుల్ల చేస్తారుట భార్య యేమో పరవశం పొంది, అన్నీ కొనిపెడు తుందట. బొమ్మలూ గుడ్డలూ, చెప్పులూ, అయినా మరోమిష పెట్టి డబ్బు గుంజి మరీ నిష్క్రమిస్తుందట అత్తగారు గూడుప బండిలో రెండు పెట్టెల్ని వదిలేసి, రెండు రోజులుండనీ కుసుమా! నీపిల్లలతో ఆడుతున్నారు. ఉంటామంటున్నారు. అంటుండిట రెండురోజులల్లా రెండేళ్లవుతుందిట అనినవ్వు తున్నాడు.

కుసుమ వెంటనే అందుకున్నది అదొక పెద్దవింతా జడ్జీ గారు? మీమేనబావ వరప్రసాదుగారు తనవేపు వారురాగానే పొంగిపోయి, మొహం పింక్‌కలర్లోకివచ్చి. తనవైభవం, హోదా, సంపదలూచూడాలని, వారిని సంతోషపెట్టాటంలో ఒళ్లూ పై తెలియకుండా ఖర్చుచేస్తారు, పర్స్ అప్పడరలాగా, సలిగి పోతే బ్యాంకు గుర్తు వస్తుంది, వాళ్లవాళ్లు వెళ్లిపోయేలోపల యెంతఖర్చుచేయగలిగితే అంత సంపాదన పరుడని తెలు తుంది వాళ్లడిగినవేగాక తానివ్వదలుచుకున్నవేగాక, నాచేత గూడా పికిల్స్, స్వీట్స్‌ప్యాక్ చేయించి యిప్పిస్తారు, వస్తూ

వుండండి అనాలిట అదేనేను మావాళ్లురాగానే చిన్నచిన్న కానుకలిస్తున్నా, వక్కచూపులూ దొంగచూపులూ, అవిచాలా కాలంమన్నవు, ప్రయాణంలో దెబ్బతింటాయి అంటూ అడ్డు పడుతూనే ఉంటారు, మావాళ్ళు వెళ్ళాక, మనదగ్గరెంతుందీ కారులైసెన్సు, ప్రీమియం, ఎలక్ట్రిసిటీబిల్, వాటర్‌టాక్సు, గాస్‌బిల్ రిపేర్‌బిల్సు చెల్లించాలి, యేవీతాళాలు, యేదీబాగ్? అవి లౌక్యంగా అయిష్టత తెలియజెస్తారు అంతకన్న చక్రపాణి గారే జెంటిల్‌మానేమో. అని చేతులుకడుక్కోటానికి బేసిన్‌వేపు వెళ్ళి అటుతిరిగి నిలబడింది కుసుమ.

అతిధులు ప్రయాణమయేలోపున, వారి కన్లు నెరవేరే లోపున కుసుమ పారడీలు విన్నారు వచనగేయ రూపంలో చదువుతూనే వున్నది.

అతిధులు కుసుమకు సింపతీ చూపుతూ సహకరిస్తూ, తమమిత్రుని మీద అభిప్రాయమూ మార్చుకోకుండా, అతిధి సత్కారంపొందుతూ, తమకేమీ ఖర్చులు తాకకుండా, పనులు నెరవేర్చుకుని వెళ్లారు.

ప్లేన్‌లో జడ్జీగారడిగారు. నవ్వుతున్నాడు.

నాకున్యాయంకావాలి, అని కుసుమ మాటి మాటికీ అన్నది. మనం చూడబోతే న్యాయమూర్తులం నీ తీర్పు యేమిటి?

డిస్ట్రిక్టమున్సిఫ్ అన్నాడు.

తీర్పు అడిగేకన్న, నీఅభిప్రాయమేమిటి? అని అడిగితే జవాబు చెప్పటం సులభం మన ప్రియమిత్రుని యేదోవ్యాధి పీడిస్తున్నది. అతనికి తెలుసేమో. కొంతమంది అబాధను

యిలా లోబడి వున్న వారి మీద చూపిస్తారు అటిచివుంచటంలో తనబాధను మరిచిపోతారు.

కుసుమ యేమో, వయసులో పడిన నిందలుచాలు. అనుకుని వయసుమళ్లాకగూడా నిందలు తెచ్చుకోటమెందుకని భరిస్తున్నది అందుకనే కనిపెట్టుకునే ఉన్నది. అని వెళ్ల డించాడు.

వాళ్ళిద్దరూ మాజిస్ట్రేట్ వంకచూశారు.

అయన విచారంగా నవ్వాడు. ఇది క్రిమినల్ కేసు కాదనా నావంకచూస్తున్నారు? ముద్దాయి యేమో దీనికన్న మరొకరు బాగాచూడొచ్చారా? అనుకుంటాడు. కని సహజగుణం తొక్కివట్టలేకపోతున్నాడు ఇంక కుసుమా! ఒక్కొసారి మనము వోర్చికోల్పోతాము. ఆమెకూ వయసుమళ్లింది. పిల్లలూదగ్గలేరు నవ్వుతూ మాటి మాటికీ న్యాయం చెప్పరా? నాకు న్యాయం కావాలి అంటుంది ఆమెది విరిగిన మనసే.

ఒక్కొసారి శరీరానికి వచ్చిన జబ్బుమైండ్‌మీద పని చేస్తుంది లివర్‌వ్యాధి వచ్చినవాడు మెదడు పనిచేయక చూస్తూ వుంటాడు టిబి వస్తే శరీరం కృశిస్తుంది, కాని మైండ్‌బాగానే ఉంటుంది.

వారిద్దరూ చేసిన నేరమేలేదు. వారిది సహజమైన అభి మానం ఇరువాగులవారినీ గౌరవించారు నాకునేరమేతోచలేదు, అని చూశాడు.

మనముగ్గురిలో నువే మేధస్సు గలవాడివన్నట్లు మేజి స్ట్రేట్‌కిరు వైపులనున్న మిత్రులూ నవ్వుతూ అతని బుజం చరిచారు.